# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad




సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 170 | పేజీలు : 08 | ఆదివారం | 28-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## ఏ ఒప్పందాలు జరిగాయి?

- ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయి?: హరీశ్ రావు
- చంద్రబాబు, రేవంత్, డీకే శివకుమార్ భేటీపై హరీష్ స్పందన
- తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చారిత్రక ఒప్పందం అని రేవంత్ అంటున్నారని విమర్శ
- శిష్యుడు సీఎం అయ్యాడని చంద్రబాబు గుంద్రేవులను తీసుకుస్తున్నారని ఆరోపణ

2



## ముందుకు 3 అడుగులు చుట్టూ ఒక అడుగే

### ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై పరిమితులు

- ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు
- ఇళ్ల స్లాబు 500 నుంచి 750 చదరపు అడుగులు మాత్రమే ఉండాలని జీవో
- ఉత్తర్వులు జారీ చేసిన గృహనిర్మాణ శాఖ కార్యదర్శి



2

**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ విస్తీర్ణంపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల స్లాబు 750 చదరపు అడుగులకు మించరాదని గృహ నిర్మాణ శాఖ స్పష్టం చేసింది. ముందు వైపు 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే ముందుకు రావాలని తెలిపింది. ఇంట్లోకి ఎండ, వర్షం రాకుండా అవసరమైతే సజ్జలు నిర్మించుకోవాలని సూచించింది. స్లాబ్ ఎక్కువ వేసి ఖర్చు పెరగడంతో లబ్ధిదారులు అనవసర అప్పులు చేస్తున్నట్లు గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు గృహ నిర్మాణ శాఖ వెల్లడించింది. కొత్త వాటితో పాటు ప్రస్తుతం రూఫ్ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేసింది.ఇందిరమ్మ ఇళ్ల స్లాబు ఇక నుంచి ఇష్టం వచ్చిన సైజులో నిర్మించడానికి వీల్లేదు. స్లాబు ఎంత విస్తీర్ణం ఉండాలో ప్రభుత్వం విధివిధినాలు వెల్లడించింది. స్లాబు 700 చదరపు అడుగులకు మించరాదని స్పష్టం చేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కాగా, మరో లక్ష ఇళ్లు ఈ సెప్టెంబర్ నాటికి పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రెండో విడత ఇళ్ల కేటాయింపునకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేస్తోంది. అయితే ఖర్చు ఎక్కువవుతోందని కొందరు మధ్యలో నిర్మాణాలు ఆపడం, మరికొందరు ప్రారంభించక పోవడాన్ని గుర్తించిన హౌసింగ్ కార్పొరేషన్ వ్యయంపై అధ్యయనం చేసింది. చాలా మంది స్లాబ్ ఎక్కువ సైజులో నిర్మిస్తున్నట్లు గుర్తించింది. కొంతమంది గోడల కన్నా సుమారు 8 అడుగుల వరకు ముందుకొస్తున్నట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు. పెద్ద స్లాబు నిర్మించడం వల్ల ఖర్చు పెరిగి, కొందరు లబ్ధిదారులు అప్పులు చేయాల్సి వచ్చి నిర్మాణాన్ని మధ్యలో నిలిపివేస్తున్నట్లు గుర్తించారు. దానివల్ల పేదలు ఇళ్లు నిర్మాణం కోసం సబ్సిడీ నిధులు ఇచ్చే ప్రధాన లక్ష్యమే దెబ్బతింటోందని ప్రభుత్వం పేర్కొంది.వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని స్లాబ్ విస్తీర్ణంపై పరిమితులు విధించాలని హౌసింగ్ కార్పొరేషన్ కోరడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటి ముందు వైపు గోడల కన్నా 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే స్లాబ్ ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉదాహరణకు



2

## 'సర్'ను సీరియస్ గా తీసుకోండి

- మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్
- కార్యకర్తలు కదం తొక్కితే బీఆర్ఎస్‌కే మెజార్టీ వస్తుందని వెల్లడి
- రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా

## ఢిల్లీలో తీవ్ర భూప్రకంపనలు..

ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

- ఢిల్లీ, ఉత్తర భారతదేశంలో శనివారం సాయంత్రం భూప్రకంపనలు
- ఆఫ్ఘనిస్థాన్‌లో 6.2 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు వెల్లడి
- భయంతో ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు

2

## బీజేపీ నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ

రాంచందర్ రావు

- బీజేపీ విజయానికి హైదరాబాద్ నుంచే నాంది పలుకుతామన్న రాంచందర్ రావు
- బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి వచ్చినా బీజేపీని ఓడించలేవని ధీమా
- బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ వైపు చూస్తోందన్న లక్ష్మణ్

2



## ఆ రెండు చట్టాల గురించి ఒవైసీ చదవాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- పాస్‌పోర్ట్, పౌరసత్వంపై ఒవైసీ వ్యాఖ్యలను ఖండించిన కిషన్ రెడ్డి
- ఓటరు జాబితా సవరణ నేపథ్యంలో ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం
- ప్రజల్లో అనవసర ఆందోళన సృష్టించవద్దని ఒవైసీకి హితవు
- బారిస్టర్ అయిన ఒవైసీ చట్టాలను సరిగా చదవాలన్న కేంద్ర మంత్రి

2



## 15 నుంచి కొత్త ఆరోగ్య పథకం

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త..

2





- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన, నగదు రహిత వైద్యమే లక్ష్యం
- ఉద్యోగ దంపతుల్లో ఒకరి జీతం నుంచే కంట్రిబ్యూషన్ వసూలుకు నిర్ణయం
- త్వరలోనే ఆసుపత్రుల జాబితా, ప్యాకేజీ రేట్లను ప్రకటించనున్న ప్రభుత్వం

## నాకు ఏం జరిగినా రేవంత్ రెడ్డిదే బాధ్యత..

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

- సెక్యూరిటీ తొలగింపుపై ఆర్ఎస్ ప్రవీణ్ ఆగ్రహం
- ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణ
- ముందస్తు సమాచారం లేకుండానే భద్రత తొలగించారని విమర్శ
- ప్రజల కోసమే పోరాటం చేస్తున్నానన్న ప్రవీణ్ కుమార్
- భద్రత తొలగించినా వెనక్కి తగ్గబోనని స్పష్టీకరణ

2




**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తన సెక్యూరిటీని తొలగించిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. భవిష్యత్తులో తనకు ఏదైనా హాని జరిగితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యత అని సంచలన వ్యాఖ్యలు

## అవసరమైతే సుప్రీంకు వెళ్తాం

- వీబీజీ రామ్‌జీ చట్టాన్ని అంగీకరించేది లేదు,అవసరమైతే సుప్రీంకు వెళ్తాం : మంత్రి ఉత్తమ్
- వీబీ-జీ రామ్ జీ పథకంపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం
- వీబీ-జీ రామ్ జీ పథకంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని యోచన
- వీబీజీ రామ్‌జీ చట్టాన్ని అంగీకరించేది లేదన్న ఉత్తమ్

2



## వెలిగొండకు నేనే శంకుస్థాపన చేశా..

పూర్తిచేసే బాధ్యత కూడా నాకే వచ్చింది: సీఎం చంద్రబాబు

- మార్కాపురం జిల్లాలో చంద్రబాబు పర్యటన
- 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమం ప్రారంభం
- వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తనదేనని ప్రజలకు హామీ
- గత పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడి
- ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు మేలని, యువత టెక్నాలజీపై దృష్టి పెట్టాలని పిలుపు

2



**హైదరాబాద్ పల్స్,అమరావతి**

తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని, ఇప్పుడు దానిని పూర్తి చేసి జాతికి అంకితం చేసే బాధ్యత కూడా తనపైనే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే గత పాలకులు కేవలం ప్రారంభోత్సవం చేసి చేతులు దులుపుకొన్నారని ఆయన విమర్శించారు.

## ఏ ఒప్పందాలు

# జరిగాయి?

మొదటి పేజీ తరువాయి

కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు (చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్) జరిపిన రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో సీఎంలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురు మాత్రమే కూర్చుని ఏం చర్చించారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఆంధ్రప్రదేశ్‌లో గుండ్రేవుల ప్రాజెక్టులు ముందుకు వెళుతుంటే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'చారిత్రక ఒప్పందం' అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.గతంలో గుండ్రేవులను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని... కానీ ఇప్పుడు ఏపీ సీఎం తన 'శిష్యుడు' రేవంత్ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును తీసుకురావడం జరుగుతోందని ఆరోపించారు. ఆర్డీఎస్‌కు స్పష్టమైన నీటి కేటాయింపులు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించిన హరీష్ రావు... రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ సగటున 4 టీఎంసీలు మాత్రమే తెచ్చుకుంటే, బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున అనుమతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు."మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నాం. ఇంకా 138 టీఎంసీలు రావాలి. రేవంత్ రెడ్డి తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావద్దు" అని వ్యాఖ్యానించారు.

## నాకు ఏం జరిగినా

# రేవంత్ రెడ్డిదే బాధ్యత..

మొదటి పేజీ తరువాయి

చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ప్రవీణ్ ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే అధికార పార్టీ తనను లక్ష్యంగా చేసుకుందని అన్నారు. విపక్ష నేతగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఒక మాజీ ఉన్నతాధికారిగా, ప్రజానేతగా ఉన్న తనకు రక్షణ లేకుండా చేయడం వెనుక ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు.తాను చేసే ప్రతి పోరాటం ప్రజల కోసమేనని, అందులో ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని ప్రవీణ్ కుమార్ చెప్పారు. భద్రత తొలగించినంత మాత్రాన తాను భయపడబోనని తెలిపారు. ప్రజల తరఫున మరింత బలంగా గొంతెత్తుతానని స్పష్టం చేశారు

# ఒవైసీ చదవాలి

మొదటి పేజీ తరువాయి

పాస్‌పోర్ట్‌ను పౌరసత్వంతో ముడిపెడుతూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒవైసీ వ్యాఖ్యలు చట్టవిరుద్ధమని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (రా×=) ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో వీరిద్దరి మధ్య చెలరేగిన మాటల యుద్ధం రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది.తెలంగాణలో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై స్పందిస్తూ.. తుది జాబితాలో పేర్లు లేని పక్షంలో సదరు వ్యక్తుల పౌరసత్వంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సందేహాలు తలెత్తే అవకాశం ఉందని, పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ ఇబ్బందులు ఎదురవుతాయని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. "పాస్‌పోర్ట్ అనేది పౌరసత్వానికి తిరుగులేని ఆధారమని విదేశాంగ శాఖ స్పష్టం చేయనప్పటికీ, అది భారత పౌరులకు మాత్రమే అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం జారీ చేసే అత్యంత కీలకమైన పత్రం" అని ఆయన పేర్కొన్నారు.బారిస్టర్ కోర్సు చదివిన ఒవైసీ, పౌరసత్వ చట్టం-1955, పాస్‌పోర్ట్ చట్టం-1967లను మరోసారి అధ్యయనం చేసి మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అనవసర ఆందోళనలను సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ఈ తాజా వివాదం తెలంగాణ రాజకీయాల్లో పత్రాల పరిశీలన, ఓటరు జాబితా సవరణ, పౌరసత్వం వంటి సున్నితమైన అంశాలపై చర్చను మరోసారి తెరపైకి తెచ్చింది.

# ముందుకు 3 అడుగులు

# చుట్టూ ఒక అడుగే

మొదటి పేజీ తరువాయి

400 చదరపు అడుగుల ఇంటికి 500 చదరపు అడుగుల వరకు, 600 ఎస్ఎఫ్‌టీ ఇంటికి 750 చదరపు అడుగుల వరకు మాత్రమే స్లాబు ఉండాలని పరిమితి విధించింది. ఇంటిలో ఎండ, వాన రాకుండా ఉండేందుకు స్లాబు పెంచడానికి బదులుగా తలుపులు, కిటికీల పైన సజ్జలు, సన్‌షేడ్‌లు నిర్మించేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని హౌసింగ్ కార్పొరేషన్ అధికారులకు ప్రభుత్వం తెలపింది.ఎండ రాకుండా ఆర్‌సీసీ స్లాబు పెంచే బదులుగా అవసరమైతే రేకులు వేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని పేర్కొంది. కొత్తగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇప్పుడు బేస్‌మెంట్, రూఫ్ లెవెల్‌లో ఉన్న నిర్మాణాలకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించింది.

# బీజేపీ నెక్స్ట్

# టార్గెట్ తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ కంచు కోటను బద్దలు కొట్టి అధికారంలోకి రావడంతో దేశ వ్యాప్తంగా బీజేపీ నేతలు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తోంది. తెలంగాణ బీజేపీ శ్రేణుల్లో సైతం ఫుల్ జోష్ నెలకొంది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ... తెలంగాణలో విజయఢంకా మోగించడమే బీజేపీ నెక్స్ట్ టార్గెట్ అని స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచే ఈ విజయానికి నాంది పలుకుతామని, వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ విజయం సాధించి చూపెడతామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడు పార్టీలు కలిసి వచ్చినా సరే.. బీజేపీని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రేపు హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. మరోవైపు వరంగల్ లో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ... బీజేపీ జాతీయ నాయకత్వం మొత్తం తెలంగాణ వైపే చూస్తోందని అన్నారు. ఈనెల 29న నితిన్ నబీన్ వరంగల్‌లో పర్యటిస్తారని, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బూత్ లెవెల్ కార్యకర్తల సదస్సులో పాల్గొంటారని వెల్లడించారు. బీజేపీని కాదని కాంగ్రెస్ ను గెలిపించిన ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయిందని అన్నారు.

## 'సర్'ను సీరియస్ గా

# తీసుకోండి

మొదటి పేజీ తరువాయి

మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.రాష్ట్రంలో వికాసం పోయి విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలాయని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ కిట్ పోయి కరెంటు కోతలు వచ్చాయని.. రైతుబంధు పోయి 'రాహుల్ బంధు' వచ్చిందని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలకు పాతర వేసి, కుంభకోణాల జాతర నడిపిస్తున్నారని ఆరోపించారు. మహేశ్వరంలో కార్యకర్తల జోష్ చూస్తుంటే సబితా ఇంద్రారెడ్డి గెలుపు, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం తథ్యమనిపించిందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నా.. జనం మాత్రం 50 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న కేసీఆర్‌నే తలుచుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలవడం పక్కా అని జోస్యం చెప్పారు.కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్‌కే మెజారిటీ వస్తుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ఇప్పటి నుంచే కేడర్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియను సీరియస్ గా తీసుకోవాలని... అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

## 15 నుంచి కొత్త ఆరోగ్య పథకం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన, క్రమబద్ధమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రూపొందించిన నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్)ను జూలై 15న ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో నగదు రహిత వైద్య సదుపాయం కల్పించనున్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఇటీవల జరిగిన ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశంలో పథకం ప్రారంభ తేదీని ఖరారు చేశారు. వారం రోజుల్లోగా వివిధ ఆసుపత్రుల యాజమాన్యాలతో ట్రస్ట్ సభ్యులు కీలక భేటీ నిర్వహించనున్నారు. ఆ తర్వాత నూతన ఈహెచ్ఎస్ మార్గదర్శకాలు, చికిత్సల ప్యాకేజీ ధరలు, ఎంప్యానెల్ చేసిన ఆసుపత్రుల తుది జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నారు.ఈ పథకంలో భాగంగా ఉద్యోగుల ప్రయోజనార్థం ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైన పక్షంలో, వారిలో ఒకరి వేతనం నుంచి మాత్రమే హెల్త్ కంట్రిబ్యూషన్‌ను మినహాయించనున్నారు. ఈ నిర్ణయం వల్ల అటువంటి ఉద్యోగ కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గనుంది. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో పూర్తి పారదర్శకతను నిర్ధారిస్తూ, ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేకంగా 'ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్'ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ట్రస్ట్ పర్యవేక్షణలోనే నూతన ఆరోగ్య పథకం అమలు కానుంది.

# వెలిగొండకు నేనే శంకుస్థాపన చేశా..

మొదటి పేజీ తరువాయి

మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని కృష్ణంశెట్టి పల్లె (కె.ఎస్ పల్లె)లో శనివారం జరిగిన 'సంజీవని' కార్యక్రమ ప్రారంభోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెలిగొండ ప్రాజెక్టు అనేది మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు జీవనాడి వంటిదని, దానిని పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.3,900 కోట్ల విలువైన పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు వివరించారు. పునరావాసం కింద నిర్వాసితులకు ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని, త్వరలోనే మరో రూ.600 కోట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో 1.19 లక్షల ఎకరాలకు, ఆ తర్వాత మిగిలిన ప్రాంతానికి పరిహారం చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు. కొందరు గొడ్డలి పార్టీకి పరోక్షంగా పనిచేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

**ఆగస్టు 15 నుంచి 'సంజీవని'**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రూపొందించిన 'సంజీవని' కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రారంభించారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇది ఒక సమగ్ర డిజిటల్ ఆరోగ్య వేదిక అని, దీని ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ సేవల వరకు మొత్తం ఆరోగ్య వ్యవస్థను అనుసంధానం చేస్తామని వివరించారు.ప్రెడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానాలతో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తామని, సంజీవని కార్డు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులను భద్రపరుస్తామని తెలిపారు. ప్రజలు కూడా మంచి ఆహారం, వ్యాయామం, యోగా వంటి అలవాట్లతో ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**బ్లేడు, గంజాయి బ్యాచ్‌లు రాబందుల్లా తిరిగాయి!**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని చంద్రబాబు ఆరోపించారు. నలుగురు వ్యక్తులు స్వేచ్ఛగా మాట్లాడుకోలేని భయానక వాతావరణం ఉండేదని, బ్లేడు, గంజాయి బ్యాచ్‌లు రాబందుల్లా తిరిగాయని విమర్శించారు. నేడు ఆ పరిస్థితి మారిందని, ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బీజేపీ, జనసేన, టీడీపీ కూటమిగా ఏర్పడ్డాయని స్పష్టం చేశారు.మహిళల కోసం స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0 వంటి పథకాలను అమలు చేస్తున్నామని, వచ్చే నెలలో 'తల్లికి వందనం' కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. రైతుల కోసం మొదటి విడత నిధులు ఇప్పటికే విడుదల చేశామని గుర్తుచేశారు.

**యువత, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి**

రామాయపట్నం పోర్టును త్వరలోనే పూర్తి చేసి, పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చి, పండ్ల తోటలు, వాణిజ్య పంటలను ప్రోత్సహించేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రైతులు విచ్చలవిడిగా పురుగుమందులు వాడటం వల్ల మన ఉత్పత్తులు అంతర్జాతీయంగా తిరస్కరణకు గురవుతున్నాయని, అందుకే ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని సూచించారు.యువత ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలు నేర్చుకొని భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జనాభా తగ్గుదల వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని, ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలకు ప్రోత్సాహకాలు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు డీబీవీ స్వామి, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైతే సుప్రీంకు వెళ్తాం

మొదటి పేజీ తరువాయి

వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని యథాతథంగా అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కేరళం, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి పోరాటం చేస్తామని, అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశం ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు.

**జులై 2న నిర్ణయం**

రైతులు, వ్యవసాయ కూలీలకు నష్టం చేసే ఈ చట్టానికి తెలంగాణ ప్రభుత్వం తలవంచేది లేదని, అవసరమైతే ప్రత్యేక రాష్ట్ర ఉపాధి హామీ పథకం తీసుకొస్తామని స్పష్టం చేశారు. జులై 2న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. వీబీ-జీ రామ్‌జీ చట్టంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ ప్రజాసంఘాల ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమైంది. మంత్రి సీతక్క సమావేశానికి హాజరుకాగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

కర్ణాటక, కేరళం ముఖ్యమంత్రులను సంప్రదించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ రాష్ట్రాల అధికారాలను హరిస్తున్న వీబీ-జీ రామ్ జీ చట్టం సమాఖ్య స్ఫూర్తిపై జరుగుతున్న ప్రత్యక్ష దాడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. గ్రామీణాభివృద్ధిపై రాష్ట్రాల పాత్రను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొస్తోందని మంత్రి ఆరోపించారు. కర్ణాటక, కేరళం ముఖ్యమంత్రులను సంప్రదించి ఉమ్మడి న్యాయపరమైన, రాజకీయ కార్యాచరణ ఖరారు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినట్లు ఉత్తమ్ వెల్లడించారు.


**200 రోజుల హామీ ఉపాధి కల్పించాలి**

తెలంగాణ రాష్ట్రం సొంతంగా ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలని సమావేశంలో పాల్గొన్న దాదాపు 20 పౌరసంఘాలు సూచించాయని మంత్రి తెలిపారు. అరవై రోజుల ఉపాధి పరిమితిని పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రతీ గ్రామీణ కుటుంబానికి కనీసం 200 రోజుల హామీ ఉపాధి కల్పించాలని, చట్టబద్ధ కనీస వేతనాలు చెల్లించాలని పౌరసంఘాలు కోరుతున్నాయని తెలిపారు. కేంద్రం ప్రతిపాదించిన 60:40 నిధుల భాగస్వామ్యం తెలంగాణపై వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపే ప్రమాదం ఉందని, ఈ అంశాన్ని రాష్ట్ర న్యాయశాఖ క్షుణ్ణంగా పరిశీలిస్తోందన్నారు.

# ఢిల్లీలో తీవ్ర భూప్రకంపనలు..

మొదటి పేజీ తరువాయి

దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం బలమైన భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్లు, కార్యాలయాల నుంచి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక జనం ఆందోళన చెందారు.ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన 6.2 తీవ్రత కలిగిన భారీ భూకంపం కారణంగానే ఈ ప్రకంపనల వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 7:04 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ ప్రాంతంలో, భూమికి 215 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఈ భూకంప ప్రభావంతో జమ్మూకశ్మీర్, ఢిల్లీ మరియు పరిసర ప్రాంతాల్లో భూమి స్పష్టంగా కంపించింది. బహుళ అంతస్తుల భవనాలు ఊగిపోవడంతో నివాసితులు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. పలుచోట్ల ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో గుమిగూడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వెలుగుచూశాయి. అయితే, ఈ భూప్రకంపనల వల్ల భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు స్పష్టం



చేశారు.

# భవిష్యత్తుకు భరోసా కల్పించే ఆర్థిక రక్షణే భీమా




**జూన్ 28- జాతీయ భీమా అవగాహన దినోత్సవం.....**

**భీమా అనేది ఖర్చు కాదు... మన కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించే తెలివైన పెట్టుబడి.....**

**నేటి నిర్ణయం... రేపటి భద్రత.....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, తెలంగాణ బ్యూరో :** ప్రతి సంవత్సరం జూన్ 28న జాతీయ భీమా అవగాహన దినోత్సవం నిర్వహించబడుతుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో భీమాపై అవగాహన పెంచడం, జీవితంలో ఎప్పుడు ఎదురవుతాయో తెలియని ప్రమాదాలు, అనారోగ్యాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఆస్తి నష్టాలు, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల సమయంలో భీమా అందించే రక్షణ గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయడం. భీమా అనేది కేవలం ఒక పాలసీ లేదా పత్రం మాత్రమే కాదు; ప్రతి కుటుంబానికి అవసరమైన ఆర్థిక భద్రతా కవచం, భవిష్యత్తుకు భరోసా ఇచ్చే రక్షణ.




**చారిత్రక నేపథ్యం**

భీమా అనే భావన మన దేశంలో కొత్తది కాదు. ప్రాచీన భారతదేశంలోనే మనుస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి, కౌటిల్యుని అర్థశాస్త్రం వంటి గ్రంథాలలో పరస్పర సహకారంతో నష్టాలను పంచుకోవడం గురించి ప్రస్తావనలు ఉన్నాయి. అగ్నిప్రమాదాలు, వరదలు, కరువు, అంటువ్యాధులు వంటి విపత్తుల వల్ల నష్టపోయిన వారికి సమాజం కలిసి సహాయం చేసేది. ఇదే కాలక్రమేణా ఆధునిక భీమా వ్యవస్థకు పునాది అయింది. భారతదేశంలో ఆధునిక భీమా రంగానికి నాంది 1818 జూన్ 28న కోల్‌కతాలో ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ స్థాపనతో పడింది. ఆ తర్వాత అనేక భీమా సంస్థలు ఏర్పడ్డాయి. స్వాతంత్ర్యం అనంతరం 1956లో జీవిత భీమా రంగాన్ని జాతీయం చేసి ఎల్ఐసీ ఏర్పాటు చేశారు. 1972లో సాధారణ భీమా రంగం కూడా జాతీయం చేయబడింది. 1999లో భీమా నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ ఏర్పడడంతో ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం కల్పించబడింది. దీంతో భారత భీమా రంగం మరింత విస్తరించింది.

**నేటి కాలంలో భీమా అవసరం**

నేటి ఆధునిక జీవనశైలిలో అనిశ్చితులు పెరుగుతున్నాయి. ఆరోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఉద్యోగ అస్థిరత, పెరుగుతున్న వైద్య ఖర్చులు వంటి అనేక కారణాల వల్ల కుటుంబాలు ఒక్కసారిగా ఆర్థిక ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో భీమా ఒక పెద్ద ఆర్థిక ఆధారం అవుతుంది. ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఆరోగ్య భీమా అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించారు. ఆసుపత్రి ఖర్చులు లక్షల్లో ఉండే ఈ రోజుల్లో ఆరోగ్య భీమా లేకపోతే కుటుంబ పొదుపు మొత్తం ఖర్చయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అదే విధంగా కుటుంబానికి ఆదారమైన వ్యక్తి మరణించినప్పుడు జీవిత భీమా వారి కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పిస్తుంది.

**భీమా అంటే ఏమిటి?**

భీమా అనేది పాలసీదారు మరియు భీమా సంస్థ మధ్య జరిగే చట్టబద్ధమైన ఒప్పందం. పాలసీదారు నిర్దిష్ట కాలానికి ప్రీమియం చెల్లిస్తాడు. ప్రతిగా, ఒప్పందంలోని నిబంధనల ప్రకారం ప్రమాదం లేదా నష్టం సంభవించినప్పుడు భీమా సంస్థ ఆర్థిక పరిహారం చెల్లిస్తుంది. ఈ విధానం ద్వారా వ్యక్తిగతంగా భరించలేని భారీ ఆర్థిక నష్టాలను సమిష్టిగా నిర్వహించే అవకాశం కలుగుతుంది. చిన్న మొత్తంలో చెల్లించే ప్రీమియం భవిష్యత్తులో పెద్ద మొత్తంలో ఆర్థిక రక్షణను అందిస్తుంది.

**భారతదేశంలో ప్రధాన భీమా రకాలు**

భారతదేశంలో ప్రధానంగా రెండు రకాల భీమాలు ఉన్నాయి.

1. జీవిత భీమా :
పాలసీదారు మరణించినప్పుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. పిల్లల చదువు, కుటుంబ నిర్వహణ, రుణాల చెల్లింపు వంటి అవసరాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

2. సాధారణ భీమా:
ఇందులో ఆరోగ్య భీమా, వాహన భీమా, గృహ భీమా, అగ్ని ప్రమాద భీమా, పంట భీమా, ప్రయాణ భీమా, వ్యాపార భీమా, వ్యక్తిగత ప్రమాద భీమా వంటి అనేక పాలసీలు ఉంటాయి.

**భీమాలో ముఖ్యమైన పదాలు**

ప్రీమియం: పాలసీ కొనసాగేందుకు క్రమం తప్పకుండా చెల్లించే మొత్తం.

సమ్ అష్యూర్డ్ (హామీ మొత్తం): ప్రమాదం సంభవించినప్పుడు ఒప్పందం ప్రకారం భీమా సంస్థ చెల్లించే నిర్దిష్ట మొత్తం.

క్లెయిమ్: నష్టం జరిగిన తర్వాత పాలసీదారు లేదా నామినీ భీమా సంస్థకు పరిహారం కోసం చేసే దరఖాస్తు.

నామినీ: పాలసీదారు మరణించినప్పుడు భీమా మొత్తాన్ని స్వీకరించే వ్యక్తి.

రైడర్స్: ప్రమాద మరణం, తీవ్రమైన వ్యాధులు వికలాంగత్వం వంటి అదనపు రక్షణలు.

భీమా వల్ల కలిగే ప్రయోజనాలు:

కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తుంది.

వైద్య ఖర్చుల భారాన్ని తగ్గిస్తుంది.

ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలకు పరిహారం అందిస్తుంది.

పిల్లల విద్య, కుటుంబ భవిష్యత్తుకు రక్షణ కల్పిస్తుంది.

వ్యాపార సంస్థలకు ఆర్థిక స్థిరత్వాన్ని ఇస్తుంది.

పొదుపు మరియు పెట్టుబడి అలవాటును పెంపొందిస్తుంది.

కొన్ని పాలసీలపై ఆదాయపు పన్ను చట్టం ప్రకారం పన్ను ప్రయోజనాలు కూడా లభిస్తాయి.

**మానసిక ప్రశాంతతను అందిస్తుంది.**

భీమా తీసుకునే ముందు గుర్తుంచుకోవాల్సిన అంశాలు:

భీమా పాలసీ తీసుకునే ముందు కుటుంబ అవసరాలను అంచనా వేయాలి. పాలసీ నిబంధనలు, కవరేజీ, మినహాయింపులు, ప్రీమియం, క్లెయిమ్ ప్రక్రియ, ఆసుపత్రుల నెట్‌వర్క్, నామినీ వివరాలు వంటి అంశాలను పూర్తిగా తెలుసుకోవాలి. కేవలం తక్కువ ప్రీమియం చూసి కాకుండా, సరైన రక్షణ కల్పించే పాలసీని ఎంపిక చేసుకోవడం ఉత్తమం.

**భారత భీమా రంగం – భవిష్యత్ అవకాశాలు**

భారత భీమా రంగం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఒకటిగా నిలుస్తోంది. డిజిటల్ సాంకేతికత, ఆన్‌లైన్ పాలసీలు, మొబైల్ యాప్‌ల ద్వారా క్లెయిమ్ సౌకర్యాలు, గ్రామీణ ప్రాంతాలకు భీమా విస్తరణ వంటి చర్యలతో ఈ రంగం మరింత వేగంగా ఎదుగుతోంది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతి కుటుంబానికి భీమా రక్షణ అందేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అయినప్పటికీ, భారతదేశంలో ఇంకా భీమా పరిధిలోకి రాని కుటుంబాలు అధికంగానే ఉన్నాయి. అందువల్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం.

**భీమా రంగంలో ఇప్పటికీ ఉన్న సవాళ్లు**

భారతదేశంలో భీమా రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఇప్పటికీ అనేక సవాళ్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో భీమాపై సరైన అవగాహన లేకపోవడం, తక్కువ ఆదాయం కారణంగా భీమాను అవసరం లేని ఖర్చుగా భావించడం, పాలసీల నిబంధనలను పూర్తిగా అర్థం చేసుకోకపోవడం, క్లెయిమ్ ప్రక్రియపై అపోహలు ఉండడం వంటి కారణాల వల్ల చాలా మంది ఇప్పటికీ భీమా రక్షణకు దూరంగా ఉన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం, భీమా సంస్థలు, భీమా సలహాదారులు కలిసి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

**ప్రభుత్వ భీమా పథకాలు**

సామాన్య ప్రజలకు కూడా భీమా రక్షణ అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం అనేక తక్కువ ప్రీమియంతో కూడిన భీమా పథకాలను అమలు చేస్తోంది. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమా ప్రయోజనాలను పొందుతున్నారు. ఈ పథకాలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గొప్ప భరోసాను అందిస్తున్నాయి

**భీమా అవగాహన ఎందుకు అవసరం?**

భీమా తీసుకోవడం మాత్రమే సరిపోదు. పాలసీలో ఉన్న నిబంధనలు, కవరేజీ, మినహాయింపులు, ప్రీమియం చెల్లింపు గడువు, నామినీ నమోదు, క్లెయిమ్ విధానం వంటి అంశాలపై పూర్తి అవగాహన ఉండాలి. సరైన సమాచారం లేకపోతే అవసరమైన సమయంలో భీమా ప్రయోజనాలను పూర్తిగా పొందలేకపోవచ్చు. అందువల్ల ప్రతి వ్యక్తి తన కుటుంబ అవసరాలకు అనుగుణంగా సరైన భీమా పాలసీని ఎంచుకోవడంతో పాటు, దానిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి.

**డిజిటల్ యుగంలో భీమా**

నేటి డిజిటల్ యుగంలో భీమా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయి. మొబైల్ యాప్‌లు, ఆన్‌లైన్ పోర్టల్‌లు, డిజిటల్ చెల్లింపులు, ఈ-పాలసీలు, ఆన్‌లైన్ క్లెయిమ్ సౌకర్యాల ద్వారా వినియోగదారులు ఇంటి నుంచే భీమా సేవలను పొందుతున్నారు. దీంతో సమయం ఆదా కావడంతో పాటు పారదర్శకత కూడా పెరిగింది.

**ముగింపు:**

జాతీయ భీమా అవగాహన దినోత్సవం మనకు ఒక గొప్ప సందేశాన్ని గుర్తు చేస్తుంది. జీవితం అనేది అనిశ్చితులతో నిండిన ప్రయాణం. ఎప్పుడు ఏ పరిస్థితి ఎదురవుతుందో ఎవరికీ తెలియదు. కానీ ముందస్తు ప్రణాళికతో తీసుకున్న ఒక సరైన భీమా పాలసీ కుటుంబానికి ఆర్థిక భరోసా, మానసిక ప్రశాంతతను అందిస్తుంది. నేడు చెల్లించే చిన్న మొత్తంలోని ప్రీమియం, రేపటి పెద్ద ఆర్థిక నష్టాన్ని నివారించగలదు.

**"భీమా అనేది ఖర్చు కాదు... మన కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించే తెలివైన పెట్టుబడి. నేటి నిర్ణయం... రేపటి భద్రత."**

**వేల్పుల మహేందర్**
**ఎస్‌బిఐ,కేర్ హెల్త్ ఇన్సూరెన్స్**
**భీమా సలహాదారుడు**
**మొబైల్: 9912775834**



## తెలంగాణలో బీజేపీ నయా స్కెచ్..

# అధికారం కోసం ఎంట్రీ ఇస్తున్న అగ్ర వ్యూహకర్త..?




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో రాజకీయ సమీకరణాలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భారతీయ జనతా పార్టీ హైకమాండ్ సరికొత్త వ్యూహాలతో కసరత్తు షురూ చేసింది. రాష్ట్రంలో జరగబోయే అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌ను(రాష్ట్ర కార్యవర్గ సమావేశం) గ్రాండ్ సక్సెస్ చేయడం ద్వారా క్యాడర్‌లో కొత్త జోష్ నింపాలని భావిస్తోంది. ఈ మేరకు పార్టీ అగ్రనాయకత్వం కీలక యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలకు అధిష్టానం నిర్దిష్ట బాధ్యతలను అప్పగించింది. కేవలం సమావేశాల నిర్వహణకే పరిమితం కాకుండా, ప్రతి ప్రోగ్రామ్ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు రచించారు. సమన్వయ లోపం లేకుండా ఉండేందుకు సీనియర్ నాయకులను ఇన్చార్జ్‌లుగా నియమించారు.

**రోడ్ మ్యాప్ సిద్ధం..**

రాష్ట్ర కార్యవర్గా సమావేశాల్లో భాగంగా రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేయడానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా మూడు రోజుల పాటు తెలంగాణలోనే మకాం వేయనున్నారు. ఆయన ఇక్కడే ఉంటూ వరస సమీక్షలు నిర్వహించడమే కాకుండా, పార్టీ అంతర్గత వ్యవహారాలు, భవిష్యత్తు కార్యాచరణపై రోడ్ మ్యాప్ సిద్ధం చేయనున్నారు. ఈ పర్యటనలో నితిన్‌తో పాటు బీజేపీ అగ్ర వ్యూహకర్త, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ కూడా తెలంగాణకు వస్తుండటం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. చాలాకాలం తర్వాత బన్సల్ తెలంగాణ అడుగుపెడుతుండటంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో అత్యంత కీలక బాధ్యతలు నిర్వహించి, అక్కడ పార్టీ బలోపేతానికి వ్యూహాలు రచించిన బన్సల్.. ఇప్పుడు తెలంగాణకు వస్తుండటంతో బీజేపీ తదుపరి ప్రధాన టార్గెట్ తెలంగాణే అనే చర్చ బలంగా సాగుతోంది.

**బెంగాల్ గెలుపు జోష్‌తో..**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునిల్ బన్సల్ కొంతకాలంగా తెలంగాణ రాజకీయ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు. ఈమధ్య కాలంలో ఆయన తెలంగాణకు వచ్చిన దాఖలాల్లేవు. దేశవ్యాప్తంగా జరిగిన పలు కీలక ఎన్నికల్లో బన్సల్ తన మార్క్‌ను చూపించారు. పశ్చిమ బెంగాల్ లోనూ తనదైన మార్క్ గెలుపును రచించుకున్నారు. అంత చరిష్మా ఉన్న బన్సల్ గత తెలంగాణ తసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం తన వ్యూహాలను పకడ్బందీగా అమలు చేయడంలో వెనుకపడ్డారనే చర్చ గతంలోనే జరిగింది. తాజాగా బెంగాల్ గెలుపు జోష్ తో ఉన్న కాషాయ పార్టీ.. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ పాగా వేయాలనే లక్ష్యంతోనే ముందుకు వెళ్తోంది. అందులో భాగంగానే బన్సల్ ను హైకమాండ్ మళ్లీ తెలంగాణకు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. బన్సల్ మార్క్ వ్యూహాలు, నితిన్ సుదీర్ఘ పర్యటనతో తెలంగాణలో కమల దళం మరింత దూకుడు పెంచడం ఖాయమని శ్రేణులు భావిస్తున్నాయి. ఈ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ద్వారా రాష్ట్రంలో పొలిటికల్ మైలేజ్ సాధించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది.

**కీలక అంశాలపై చర్చ..**

ఇదిలాఉండగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంపై రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గం సమావేశాల్లో తీసుకోవాల్సిన నిర్ణయాలపై నేతలు చర్చించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన ఏర్పాట్లు, కార్యాచరణ, ఇతర అంశాలపై లక్ష్మణ్ నేతలకు పలు సూచనలు చేశారు. పార్టీ చీఫ్ టూర్ విజయవంతంతో పాటు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను సక్సెస్ అయ్యేలా చూడాలని సూచించినట్లు తెలిసింది.

## 'మిషన్ పరివర్తన'మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు....

### ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలో "మిషన్ పరివర్తన" పేరిట మాదకద్రవ్యాల నిరోధక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్ - వికసిత్ భారత్ కా సంకల్ప్" నినాదంతో "డ్రగ్-ఫ్రీ యూత్, ఎంపవర్డ్ నేషన్" అనే థీమ్‌తో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సదస్సుకు భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యువత మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలు, సమాజం ఎలా నష్టపోతున్నాయో వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# షోయబ్ అక్తర్ సోదరుడి అంత్యక్రియల్లో ఉగ్రవాదులు..

## భారత్ వాదన మరోసారి నిరూపణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, సెంట్రల్ బ్యూరో:**
పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ సోదరుడు షాహిద్ అక్తర్ అంత్యక్రియలు ఇప్పుడు వరల్డ్ పాలిటిక్స్ లో చర్చగా మారాయి. ఈ కార్యక్రమంలో లష్కరే తోయిబా కీలక నేతలు హాజరైనట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్‌గా మారాయి. అయితే ఈ వీడియోల్లో పహల్గామ్ ఎటాక్ సూత్రధారి సైఫుల్లా కసూరీ కూడా కనిపించడం తీవ్ర చర్చకు దారి తీసింది. దీంతో పాకిస్థాన్ గడ్డపై ఉగ్రవాదులు ఎంత స్వేచ్ఛగా, సురక్షితంగా తిరుగుతున్నారనే విషయాన్ని ఈ ఘటన మరోసారి ప్రపంచానికి స్పష్టం చేసినట్లైందని అంతర్జాతీయ రాజకీయ నిపుణుల్లో చర్చ జరుగుతోంది. అయితే షాహిద్ అక్తర్ జూన్ 24న కన్నుమూశారు. ఇస్లామాబాద్‌లోని హెచ్-8 శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లష్కరే ఉపనేత, పహల్గాం ఉగ్రదాడి మాస్టర్ మైండ్ సైఫుల్లా కసూరీతో పాటు పలువురు ఉగ్రవాదులు హాజరు కావడం చర్చగా మారింది.

**భారత్ ఆందోళనలు మరోసారి నిరూపణ:**
పాకిస్థాన్ ఉగ్రవాదులకు, వారి కార్యకలాపాలకు ఆశ్రయం ఇస్తూ వారికి అండగా ఉంటుందనే వాదన భారత్ చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ పాక్ మాత్రం ఈ వాదనను కొట్టిపారేస్తూ ప్రపంచం ముందు నమ్మబలికే ప్రయత్నం చేస్తూనే ఉంది. పాకిస్థాన్‌లో సెలబ్రిటీలు, ప్రముఖ వ్యక్తుల కార్యక్రమాల్లో ఉగ్రవాదులు బహిరంగంగా పాల్గొంటున్నా తమ భూభాగంపై ఉగ్రవాదులకు ఎలాంటి ఆశ్రయం లేదంటూ బొంకుతూ వస్తోంది. ఈ క్రమంలో భారత్ చేస్తున్న ఆరోపణలను నిజం చేస్తూ షోయబ్ అక్తర్ సోదరుడి అంత్యక్రియల్లో ఈ ఉగ్రవాదులు ప్రత్యక్షం కావడం హాట్ టాపిక్ గా మారింది.

## తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువతిని అత్యవసర శస్త్రచికిత్సతో రక్షించిన మెడికవర్ వైద్యులు

**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27 :**
మెడికవర్ తీవ్ర కడుపు నొప్పి, రక్తపోటు పతనం మరియు అధిక అంతఃరక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరిన 34 ఏళ్ల యువతి మెడికవర్ హాస్పిటల్స్ వైద్యుల సమగ్ర, ఎమర్జెన్సీ శస్త్రచికిత్స వల్ల బతుకుచ్చి బయటపడింది.

**కీ పాయింట్స్:** కొన్ని రోజులుగా నెలసరి ఆలస్యం, తీవ్రమైన కడుపు నొప్పి, అధిక నీరసం కారణంగా కుటుంబ సభ్యులు యువతిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఉదంత సమయంలో రోగినికి రక్తపోటు 70/40 ఎంఎం హెచ్.జి మాత్రమే నమోదు కావడంతో గుండె స్పందన నిమిషానికి 160 వారం చేరింది. పరిస్థితి తీవ్రముగా ఉండింది. ఆవసర ఐసీయూలోకి తరలించి ప్రత్యేక ఇనోట్రోప్ మందులతో చికిత్స ప్రారంభించారు. రోగికి మూర్ఛకు వైగా వెంటిలేటర్ సాయంతో శ్వాసనాళ పరిస్థితి సంరక్షించారు. అల్ట్రాసౌండ్ పరీక్షలో గర్భాశయం వెలుపల గర్భం (ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ) గుర్తించి కుడి ఫెలోపియన్ ట్యూబ్ పగిలి కడుపులో భారీ రక్తస్రావం (సుమారు 1.5--2 లీటర్లు) జరిగిందని నిర్ధారించారు. రోగికి తక్షణమే రక్తం అందించడం కోసం బ్లడ్ బ్యాంక్‌ను అప్రమత్తం చేసి, అత్యవసర శస్త్రచికిత్సకు స్పందించారు. డా. భావ్య (సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి మరియు స్త్రీ రోగ నిపుణులు, లాపరోస్కోపిక్ మరియు సంతానోత్పత్తి నిపుణులు) నేతృత్వంలోని ప్రసూతి అండ్ గైనకాలజీ బృందం పగిలిన కుడి ఫెలోపియన్ ట్యూబ్‌ను తొలగించి రక్తస్రావాన్ని నియంత్రించింది. ఐసీయూలో డా. రాజు నేతృత్వంలోని క్రిటికల్ కేర్ బృందం వెంటిలేటర్ సహకారం, అవసరమైన రక్త భాగాలు, ఎమర్జెన్సీ మెడిసిన్, అనస్థీషియా మరియు నర్సింగ్ సేవలతో రోగిని నిర్వహించింది. రోగి ఆరోగ్యం శ్రేణిగా మెరుగై వెంటిలేటర్, ఇనోట్రోప్ అవసరం లేకుండానే పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.

**వైద్యుల సూచనలు:**
ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ మహిళల జీవనానికి ప్రమాదకర పరిస్థితి అని వైద్యులు హెచ్చరించారు. నెలసరి ఆలస్యం, తీవ్ర కడుపు నొప్పి, తలనొప్పి, బలహీనత లేదా అకస్మాత్తుగా రక్తపోటు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. సకాలంలో నిర్ధారణ, అత్యవసర




శస్త్రచికిత్స మరియు బహుళ విభాగ వైద్యుల సమన్వయం రోగి ప్రాణాలను రక్షించగలిగిన ముఖ్య కారణమన్నారు.

**ఇన్ఫోబాక్స్:**
తొలుత గుర్తించే సూచనలు: నెలసరి ఆలస్యం, తీవ్రమైన వైద్యకరమైన కడుపు నొప్పి, సవాల్ అయిన శ్వాస, తలనొప్పి లేదా చక్రం తిరిగే అనుభవం.
లిఅత్యవసర చర్యలు:లి వెంటనే అత్యవసర విభాగంలో చేరవలసి, అల్ట్రాసౌండ్-కోణాల విచారణ, రక్తం నిల్వ, శస్త్రచికిత్స అవసరమవుతుంది.

## బిఆర్ఎస్ లో చేరిన భానూరు కాంగ్రెస్ కీలక నాయకులు, వార్డు సభ్యురాలు

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి**

**బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు.**

**పటాన్చెరు గడ్డ.. బిఆర్ఎస్ అడ్డ..**

**శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..**





**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27 :**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో.. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ లో చేరుతున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రవళిక నరేందర్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగర్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శివయ్య లు తమ అనుచరులతో కలిసి శనివారం సాయంత్రం హైదరాబాద్ లో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు సమక్షంలో గులాబీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి అడ్డా అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికిని.. అదే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారంటే ఆ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుందని గుర్తు చేశారు. ప్రజలందరూ తిరిగి కెసిఆర్ పరిపాలన రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. వీరి రాకతో బానూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీధర్ చారి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి నాలుగు రోజులపాటు పల్స్ పోలియో




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, తెలంగాణ బ్యూరో :**
రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నుంచి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నారు. బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వేల ద్వారా 0 నుంచి 5 ఏండ్ల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించమే లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఇందులో భాగంగా 22,979 పోలియో బూత్‌లు, 903 మొబైల్ బృందాలు, 903 ట్రాన్సిట్ పాయింట్లను సిద్ధం చేసింది. సుమారు 40.97 లక్షల మంది ఐదేండ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో, అందుకోసం సుమారు 52.04 లక్షల బీవోపీవీ టీకా డోసులను ఇప్పటికే జిల్లాలకు సరఫరా చేశారు. క్షేత్రస్థాయిలో 8,393 మంది ఏఎన్ఎంలు, 27,181 మంది ఆశా కార్యకర్తలు, 34,442 మంది అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు నర్సింగ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు.జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశించిన పోలియో బూత్‌లలో డ్రాప్స్ వేయనున్నారు. జూన్ 29, 30 తేదీల్లో సిబ్బంది నేరుగా ఇంటింటికీ వెళ్లి మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు. అయితే, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో.. అదనంగా జూలై 1న మరో రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ముఖ్యంగా వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని బస్తీలు, కొత్త కాలనీలు, గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు సూచించారు. తెలంగాణలో చివరి పోలియో కేసు 2007లో నమోదైందని, పోలియో రహిత హోదాను ఉమ్మడి రాష్ట్రంలోనే సాధించామని అధికారులు వెల్లడించారు.

### మేరు కుల సంక్షేమ భవన ప్రారంభోత్సవానికి

## బీర్ల ఐలయ్యకు ఆహ్వానం...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట సమీపంలోని సురేంద్రపూరి దగ్గరలో నూతనంగా నిర్మించిన మేరు సంక్షేమ భవనం ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆహ్వానించిన మేరు సంక్షేమ భవన కమిటీ సభ్యులు. జులై 5వ తేదీ ఆదివారం రోజు మేరు సంక్షేమ భవనం ప్రారంభిస్తున్నట్లు బీర్ల ఐలయ్య కి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేరు సంక్షేమ భవనం అధ్యక్షుడు కొత్తకొండ పురుషోత్తం మేరు సలహాదారు కొత్త భాస్కర్, ఉపాధ్యక్షుడు డికొండ శ్రీనివాస్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిఆర్వో ఆదిమూలం సురేష్ మేరు, తదితరులు ఉన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే డా. పి. సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, నారాయణఖేడ్ :**
నారాయణఖేడ్ మున్సిపల్ 9వ వార్డులో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోయినా లేదా వివరాల్లో తప్పులు ఉన్నా ఈ ప్రత్యేక సర్వే ద్వారా సరిచేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన వారిని గుర్తించి పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించాలని, ప్రజలు, స్థానిక నాయకులు సర్వే అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ఇదే నిదర్శనం : ఎమ్మెల్యే డా. పి. సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, నారాయణఖేడ్ :**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అనేంట్ డిజిటల్ సంస్థ అందించిన 10 ల్యాప్‌టాప్‌లు, లయన్స్ క్లబ్ హైదరాబాద్ సౌత్ అందించిన 200 భోజన పళ్లాలు, నోట్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిజిటల్ యుగంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తికావడంతో కొత్త ప్రవేశాలు నిలిపివేయడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, అనేంట్ డిజిటల్ సంస్థ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లచర్లలో కమలమ్మకు ఘన నివాళి.. కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**హైదరాబాద్ పల్స్, జూన్ 27, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల రమణ తల్లి కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ శనివారం వారి నివాసానికి వెళ్లి కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేకపోతుల రమణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమె, కమలమ్మ మరణం బాధాకరమని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొని, మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, స్థానికులు, సంఘ నాయకులు, కార్యకర్తలు కూడా కమలమ్మకు నివాళులర్పించి, ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ పరామర్శ కార్యక్రమం విషాద వాతావరణంలో కొనసాగగా, పలువురు కమలమ్మ సేవలను స్మరించుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ సాంబి రెడ్డి, మన్యుపాట్ని, గందసిరి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లికి బోనం సమర్పించిన బండ్రు శోభారాణి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ కనకదుర్గమ్మ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి బండ్రు శోభారాణి కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని తెలంగాణ అభివృద్ధిలో అగ్రభాగాన నిలవాలని దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించానాని తెలిపారు

## దివ్యాంగుల నైబర్‌హుడ్ సెంటర్లకు ఆటో వాహనాల పంపిణీ....

**ముఖ్యఅతిథిలుగా హాజరైన మంత్రి సితక్క, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్, హెలెన్ కిల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల సాధికారతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో దివ్యాంగుల నైబర్‌హుడ్ సెంటర్లకు ప్రత్యేక ఆటో వాహనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సితక్క, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అవసరమైన సేవలను గ్రామస్థాయిలో అందించేందుకు నైబర్‌హుడ్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ ఆటో వాహనాల ద్వారా దివ్యాంగులకు గ్రామస్థాయిలో సేవలను మరింత వేగంగా, సమర్థవంతంగా అందించే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్, జిల్లా ఓపీలు, మండల సమైక్య ఓపీలు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో తీవ్ర విషాదం.. పిడుగుపాటుకు 21 ఆవులు మృతి!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, తెలంగాణ బ్యూరో :** ములుగు జిల్లాలో ప్రకృతి ప్రకోపానికి ఒక పేద రైతు అతలాకుతలమయ్యాడు. ఊహించని రీతిలో విరుచుకుపడిన వాన, దానికి తోడైన పిడుగుపాటు ఒకేసారి 21 మూగజీవాలను బలితీసుకుంది. కంటికి రెప్పలా కాపాడుకుంటూ, తమ జీవనాధారంగా నమ్ముకున్న పశువులు కళ్లముందే మృత్యువాత పడటంతో ఆ రైతు కుటుంబం గుండె లవిసేలా రోదిస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని, విషాదాన్ని నింపింది.

**పొలంలోనే ఒరిగిపోయిన మూగజీవాలు**

తాడ్వాయి మండలం అంకంపల్లి గ్రామానికి చెందిన రైతు సమ్మయ్య రోజులాగే శుక్రవారం సాయంత్రం కూడా తన ఆవులను ఇంటి సమీపంలోని పొలంలో కట్టివేశాడు. అయితే, రాత్రి వేళ ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ వర్షంతో పాటు పెద్ద పెట్టున ఉరుములు, మెరుపులు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఒక భారీ పిడుగు ఆవులు కట్టేసిన ప్రాంతంపై పడింది. ఆ ధాటికి పొలంలో కట్టేసి ఉన్న 21 ఆవులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. శనివారం ఉదయం వెళ్లి చూసేసరికి ఆవులన్నీ నిర్జీవంగా పడి ఉండటం చూసి సమ్మయ్య ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు.

**కోలుకోలేని ఆర్థిక నష్టం.. సాయం కోసం ఎదురుచూపు**

ఒక్కసారిగా ఇంత పెద్ద సంఖ్యలో పశువులు మృత్యువాత పడటంతో సమ్మయ్యకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఆ ఆవుల పాలే ఆ కుటుంబానికి ప్రధాన జీవనాధారం. ఇప్పుడు ఉన్నట్టుండి ఆవులన్నీ చనిపోవడంతో సమ్మయ్య కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. గ్రామంలోని పశువుల యజమానులతో పాటు స్థానికులు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధిత రైతు కుటుంబానికి పరిహారం అందించి ఆదుకోవాలని అంకంపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## మొహర్రం వేళ భారీగా ప్రజల్ని చంపేందుకు కుట్ర... భగ్నం చేసిన పోలీసులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, ముంబై డెస్క్:** మొహర్రం ఊరేగింపును లక్ష్యం చేసుకుని.. భారీగా ప్రజల్ని చంపేందుకు ఓ వ్యక్తి చేసిన కుట్రను ముంబై పోలీసులు భగ్నం చేశారు. ఊరేగింపులో పాల్గొనేవారికి పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన సుమారు 14,900 విషపు గుళికలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎలకలమందుతో నింపిన కాప్సూల్స్ ను పంచి, భారీ మారణహోమం సృష్టించేందుకు నిందితుడు ప్లాన్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూణేలోని విమాన్ నగర్ ప్రాంతానికి చెందిన ఫయాజ్ ప్రేమ్ జీ ఈ ప్లాన్ చేశాడు. ఫయాజ్ రంగుల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొద్దిరోజులుగా ముంబైలోని డోంగ్రీ ప్రాంతంలో ఉన్న ఒక గెస్ట్ హౌస్, డార్మిటరీలో ఉంటూ.. ఈ కుట్రకు ప్లాన్ చేశాడు. నగరంలోని జెజె, బైకుల్లా ప్రాంతాల మీదుగా సాగే మొహర్రం ఊరేగింపును టార్గెట్ గా చేసుకుని.. విష గుళికలు పంచి ప్రాణనష్టం సృష్టించేందుకు ప్రయత్నించాడు. అతడిని గమనించిన భద్రతా సిబ్బంది.. ఆ గుళికలను పరిశీలించి స్వాధీనం చేసుకోవడంతో భారీ ప్రమాదం తప్పింది. విచారణలో అతను చెప్పిన విషయాలు విని పోలీసులే విస్తుపోయారు. ఎలుకలమందుగా వాడే 50 కిలోల జింక్ ఫాస్పైడ్ ను వాడి కాప్సూల్స్ తయారు చేసినట్లు చెప్పాడు. మొహర్రం ఊరేగింపులో పాల్గొంటున్న ప్రజలకు ఈ రసాయన గుళికలను పంపిణీ చేస్తుండగా నిందితుడిపై పోలీసులకు అనుమానం వచ్చింది. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి ఈ గుళికల వల్ల వాంతులు, కడుపునొప్పితో బాధపడుతున్నట్లు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 30 వేల గుళికలు తయారు చేసేందుకు ప్లాన్ చేయగా.. పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. నిందితుడిపై బి.ఎన్.ఎస్ సెక్షన్లు 109, 110, 123 కింద హత్యాయత్నం, విషప్రయోగం వంటి కేసులు నమోదు చేశారు. ఈ కేసులో అంతర్జాతీయ కోణాలు కూడా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు 2019 నుండి 2025 మధ్య కాలంలో ఇరాన్, ఇరాక్ దేశాలకు పలుమార్లు ప్రయాణించాడని, గడిచిన ఏడాది కాలంలోనే ఏకంగా 19 సార్లు ఆ దేశాలకు వెళ్లినట్లు విచారణలో తేలింది. నిందితుడి సోదరి ఇరాన్‌లో ఫిజియోథెరపిస్ట్‌గా పనిచేస్తుండగా, అతని తల్లి కూడా ప్రస్తుతం అక్కడే ఉంటున్నారు. ఈ ప్రయాణాల వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటి, ఈ కుట్ర వెనుక ఏదైనా పెద్ద అంతర్జాతీయ నెట్‌వర్క్ ఉందా, లేదా ఎవరి ప్రోద్బలంతోనైనా అతను ఈ పని చేశాడా అనే కోణంలో పోలీసులు అతని మొబైల్ ఫోన్, డిజిటల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ముంబై పోలీసులు స్పష్టం చేశారు. కాగా.. షియా ఖోజా ముస్లిం వర్గానికి చెందిన ఫయాజ్ భార్యతో విడాకులు తీసుకుని ఒంటరిగా ఉంటున్నాడు.

## గతేడాది మే లో భారత్ కు షాక్ ఇచ్చాం.. అయినా

### : పాక్ ప్రధాని సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, నేషనల్ డెస్క్:** భారత్ పై మరోసారి విషం చిమ్మింది పాకిస్థాన్. సరిహద్దు దేశమైన పాకిస్థాన్ ఇప్పటికే అనేక సార్లు భారత్ పై దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. దాడులు జరిగిన ప్రతిసారి భారత్.. ఆ దేశ కుట్రలను బలంగా తిప్పికొట్టింది. గతేడాది జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో పాకిస్థాన్ కు చెందిన ఉగ్రమూకలు జరిపిన మారణహోమంలో 25 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టి దాయాది దేశానికి గట్టిగా బుద్ధి చెప్పింది. అంతేకాక ఆదేశంపై వాణిజ్య పరంగా కూడా ఆంక్షలు విధించింది. అయితే పాకిస్థాన్ మాత్రం భారత్ పై విషం చిమ్ముతూ వస్తోంది. తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ను అస్థిరపరిచేందుకు భారత్ కుట్ర చేస్తోందని ఈ మేరకు టెర్రరిస్టు గ్రూప్స్ తో కలిసి పాకిస్థాన్ లో దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. అఫ్గానిస్తాన్, పాకిస్థాన్ లోని అనేక టెర్రరిస్టు సంస్థలకు భారత్ నుంచి సాయం అందుతోందని.. ఈ మేరకు వాళ్లను పాకిస్థాన్ పై భారత్ ఉసిగొల్పుతోందని అన్నారు. పాకిస్థానీ మీడియా సమాచారం ప్రకారం ఇవాళ కరాచీలో మాట్లాడుతూ భారత్ పై పలు కీలక వ్యాఖ్యలు చేశారు షెహబాజ్ షరీఫ్." పాకిస్థాన్ కు ఇంటర్నల్ అలాగే ఎక్స్ టర్నల్ గా తీవ్ర ముప్పు పొంచి ఉంది. పాకిస్థాన్ లో ఘర్షణలు, భద్రతా సవాళ్లు ఉన్నాయి. ఇటీవలికాలంలో ఈ దాడులు ఎక్కువ అయ్యాయి. మన సైన్యం ఆందోళనతో ఉంది. అఫ్గానిస్తాన్ వైపు నుంచి విదేశీ సపోర్ట్ తో టెర్రరిజం పెరుగుతోంది. ఈ సమయంలో పాకిస్థాన్ ప్రజలు మన సైన్యానికి సపోర్ట్ గా ఉండాలి. ముఖ్యంగా భారత్.. పాకిస్థాన్ ను అస్థిర పరిచేందుకు యత్నిస్తోంది. గతేడాది మేలో వాళ్లకు (భారత్) షాక్ ఇచ్చాం. ఇప్పుడు మన నేలపై విధ్వంసం సృష్టిస్తోంది. మన దేశంలో శాంతి, సుస్థిరతకు విఘాతం కలిగించాలని ఆ దేశం చూస్తోంది" అని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక అంతర్జాతీయ మీడియేషన్ పరంగా పాకిస్థాన్ బలపడిందని షెహబాజ్ అన్నారు. అమెరికా– ఇరాన్ మధ్య శాంతిని చేకూర్చడంలో పాకిస్థాన్ కీలక పాత్ర పోషించిందని.. తద్వారా పాకిస్థాన్ శాంతిదూతగా ఆవిర్భవించిందని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. మరోవైపు పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ మాట్లాడుతూ.. అఫ్గానిస్తాన్ కు భారత్ మిలిటరీ సాయం చేస్తోందని ఆరోపించారు. భారత్ చేరవేసిన డ్రోన్ లతో అఫ్గానిస్తాన్.. పాకిస్థాన్ పై దాడులకు పాల్పడుతోందని అన్నారు. ఇక పాకిస్థాన్ లోని ఖైబర్ పంఖ్తుక్వా, బెలూచిస్తాన్ లోని కొన్ని ఇన్ సర్జెంట్ దళాలు పాకిస్థాన్ లోని ఆర్మీ, ప్రభుత్వ అధికారులపై దాడులు పాల్పడుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వం తప్పిదాలతోనే ఈ గ్రూప్ లు యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది. అయితే పాకిస్థాన్ మాత్రం తన తప్పులను ఒప్పుకోకుండా భారత్ పై ఆరోపణలు చేయడంపై నెటిజన్లు మండిపడుతున్నారు

## ఇంటెలిజెన్స్ అలర్ట్: మరోసారి ఉగ్ర కలకలం, దేవాలయాలే టార్గెట్.!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, న్యూఢిల్లీ:** ప్రశాంతంగా ఉన్న భారతావనిపై ఉగ్ర చూపు పడిందా? మరీ ముఖ్యంగా దైవ భూమిపైనే దాడుకుల ప్లాన్ చేస్తున్నారా? దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాఖండ్ రాష్ట్రానికి భారీ ఉగ్ర ముప్పు పొంచి ఉందని ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు హెచ్చరికలు ఒక్కసారిగా ప్రకంపనలు రేపాయి. ఖలీస్థానీ ఉగ్రవాదులు కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు సమాచారం అందించాయి. ఈ హెచ్చరికల నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరాఖండ్ పోలీసులు అప్రమత్తమయ్యారు.

**టార్గెట్‌గా దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు..**

ఈ దాడులకు సంబంధించి ఒక ఈ–మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. అందులో ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లోని ప్రధాన దేవాలయాలతో పాటు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, రైల్వే స్టేషన్లు, పోలీసు వ్యవస్థలను కూడా ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ నేతలను కూడా టార్గెట్ చేస్తున్నట్లు ఆ ఈ–మెయిల్ సమాచారం ఇస్తోంది. ఈ మెయిల్ నిజానిజాలను నిర్ధారించేందుకు, దాని మూలాలను కనుగొనేందుకు ఢిల్లీ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

**పెరిగిన భద్రత..**

తాజా హెచ్చరికలతో ఢిల్లీ, ఉత్తరాఖండ్ పోలీసులు, నిఘా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా సెన్సిటివ్ ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, కట్టుదిట్టం చేస్తున్నారు. నిఘా సంస్థలు గతంలో కూడా ఇదే తరహా హెచ్చరికలు జారీ చేశాయి.

# చరిత్రలోనే అరుదైన దృశ్యం: 194 ఏళ్ల తాబేలుతో మోదీ!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, సెంట్రల్ డెస్క్ :** సీషెల్స్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అత్యంత అరుదైన ఆసక్తికరమైన భేటీలో పాల్గొన్నారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ జీవిగా గుర్తింపు పొందిన 'జొనాథన్' అనే భారీ తాబేలును ప్రధాని మోదీ ప్రత్యేకంగా కలిశారు. దాదాపు 194 ఏళ్ల వయస్సున్న ఈ అద్భుత జీవికి ప్రధాని స్వయంగా ఆహారం తినిపించారు. జొనాథన్‌తో గడిపిన ఆ క్షణాలు పర్యావరణ పరిరక్షణ, ప్రకృతిపై ప్రధానికి ఉన్న మమకారాన్ని చాటిచెప్పాయి. 1832లో జన్మించినట్లు భావిస్తున్న జొనాథన్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం భూమిపై జీవిస్తున్న అత్యంత వృద్ధ జంతువు.ప్రధాని మోదీ సీషెల్స్ నేషనల్ బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించిన క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అక్కడ ఆయన మొక్కలు నాటి, పర్యావరణ హిత సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా జొనాథన్‌తో ఆయన గడిపిన సమయం పర్యాటక రంగంలోనూ, జీవ వైవిధ్య సంరక్షణలోనూ ఈ




పర్యటనకు ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది.సీషెల్స్ స్వాతంత్ర్య దినోత్సవం, భారత్–సీషెల్స్ మధ్య దౌత్య బంధానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం శనివారం విక్టోరియా చేరుకున్నారు. విమానాశ్రయంలో ప్రధానికి అధ్యక్షుడు డాక్టర్ ప్యాట్రిక్ హెర్మినీ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, సీషెల్స్‌ను భారత్ ఒక 'విలువైన సముద్ర భాగస్వామి'గా, నమ్మకమైన మిత్రదేశంగా పరిగణిస్తుందని పేర్కొన్నారు.

**ప్రపంచంలోనే అత్యంత వృద్ధ జీవి**

ఈ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీతో ప్రధాని ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారు. సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ, వాతావరణ మార్పుల సవాళ్లు, అభివృద్ధి సహకారం మరియు వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై ఇద్దరు నేతలు సమగ్రంగా సమీక్షించనున్నారు.స్వర్ణోత్సవ వేడుకలకు 'గెస్ట్ ఆఫ్ హానర్'గా హాజరుకానున్న ప్రధాని మోదీ, నేషనల్ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు, అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రవాసులతో ముచ్చటించనున్నారు. 2015 తర్వాత సీషెల్స్‌లో ప్రధాని చేపట్టిన తొలి అధికారిక పర్యటన కావడంతో, ఈ పర్యటన రెండు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

# భట్టిని కలసిన బీర్ల ఐలయ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, కురుమ సంఘం చైర్మన్ ఎగ్గే మల్లేశం, రాష్ట్ర నాయకుడు శివకుమార్, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి అంశాలు, వివిధ విషయాలను చర్చించారు.

# ఏపీలో డేంజర్ పురుగులు..కంట్లోపడితే చూపు పోయే ప్రమాదం.. ఆ జిల్లా వారికి నరకం!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, ఆంధ్రప్రదేశ్ డెస్క్:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో డేంజర్ పురుగులు ప్రజలకు నరకం చూపిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో ఇప్పుడు ఓ చిన్న పురుగు పెద్ద సమస్యగా మారింది. యాసిడ్ పురుగులుగా చెప్పే ఈ పురుగులు నర్సరీల్లో పని చేసే వాళ్లను భయపెడుతున్నాయి. ముఖ్యంగా కడియం ప్రాంతంలో మొక్కల పెంపకం, రవాణా సమయంలో ఈ పురుగులు శరీరంపై పాకుతున్నాయి. దీని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

**ఏపీలో డేంజర్ పురుగులు.. వాటినుండి పెడిరిన్ అనే విషపదార్థం**

కొందరు భయంతో చేతులతో నలిపేస్తే సమస్య మరింత పెరిగిపోతోంది. ఈ పురుగులు చూడటానికి చీమలాగా పొడవుగా ఉంటాయి. వీటిని పెడిరోవ్ బీటిల్స్ అని కూడా అంటారు. ఇవి కుట్టవు కానీ, నలిపితే తోక భాగం నుంచి పెడిరిన్ అనే విషపదార్థం వెలువడుతుంది. దీని వల్ల చర్మంపై దద్దుర్లు, తీవ్ర దురద, మంట, అలర్జీ వంటి సమస్యలు వస్తున్నాయి. కడియం నర్సరీల్లో వేలాది మంది కూలీలు రోజువారీ పని చేస్తుంటారు.

**నర్సరీలలో పని చేసే కార్మికులకు పురుగులతో ఇబ్బంది**

వర్షాలు పడటంతో నర్సరీలలో మొక్కల డిమాండ్ పెరిగి, ఎక్కువ మొక్కలను పెంచుతూ ఎక్కువ మంది పని చేస్తున్న సమయంలో అక్కడ పని చేస్తున్న కార్మికులు ఈ ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు.డాక్టర్లు ఈ విషయంలో ముఖ్యమైన హెచ్చరికలు ఇస్తున్నారు. పురుగు ఒంటిపై పాకినా నలిపేయకుండా జాగ్రత్తగా తొలగించాలని సూచిస్తున్నారు. పురుగు తాకిన చేసిన చోట సబ్బు నీటితో మెల్లగా కడగాలి.

**కళ్ళలో పడితే చూపు పోయే ప్రమాదం**

రుద్దడం, గోకడం వంటివి చేయకూడదు. మరీ ముఖ్యంగా కళ్లలో పడకుండా చాలా జాగ్రత్త వహించాలి. పొరపాటున కళ్లలో పడితే చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ సమస్యను 'నైరోబీ ఐ' అని కూడా అంటారు. అలర్జీ వచ్చిన వాళ్లు సొంత వైద్యం చేసుకోకుండా డాక్టర్‌ను సంప్రదించి సరైన మందులు



వాడాలి.

**యాసిడ్ పురుగులపై వైద్యుల అలెర్ట్**

నర్సరీల్లో పనిచేసే వాళ్లంతా రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ పురుగులు వర్షాకాలంలో ఎక్కువగా కనిపిస్తాయని, తగిన జాగ్రత్తలతో సమస్యను అధిగమించవచ్చని అధికారులు చెబుతున్నారు. కడియం మొక్కల నర్సరీలు తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందినవి. ఇక్కడి కార్మికుల ఆరోగ్యం కాపాడటంలో భాగంగా వైద్యులు వారికి యాసిడ్ పురుగుల నుండి రక్షించుకోవటానికి ఏం చెయ్యాలో చెప్తున్నారు.

# కడుపులోని బిడ్డకు డీఎన్ఏ టెస్ట్.. భర్త, అత్త వేధింపులతో గర్భిణి ఆత్మహత్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, సంగారెడ్డి ప్రతినిధి :** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్‌లో దారుణం చోటుచేసుకున్నది. కడుపులోని బిడ్డకు డీఎన్ఏ టెస్టు చేయించాలంటూ అత్తింటివారు వేధిస్తుండటంతో ఐదు నెలల గర్భిణి ఆత్మహత్య చేసుకున్నది.వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలం మొత్తుకపల్లికి చెందిన సుష్మిత (23)కు గడిపెద్దాపూర్‌కు చెందిన గాజుల అభిలాష్‌తో ఏడాదిన్నర క్రితం వివాహం అయింది. ప్రస్తుతం సుష్మిత ఐదు నెలల గర్భిణి. అయితే ఆమెపై అనుమానం పెంచుకున్న భర్త.. తన తల్లి శశిరేఖతో కలిసి వేధిస్తున్నాడు. గర్భంలోని శిశువుకు డీఎన్ఏ పరీక్ష చేయించాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. దీంతో తరచూ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన సుష్మిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. అయితే మృతురాలి తల్లి జానాబాయి తన కుమార్తెను భర్త అభిలాష్, అత్త శశిరేఖలే హత్య చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని సంగారెడ్డి దవాఖానకు తరలించారు.

# ఆలేరు ప్రజలను చల్లంగా చూడు దుర్గమ్మ తల్లి.....


## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి జిల్లా డిసిసి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించే విధంగా చల్లంగా చూడమని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వేడుకున్నారు. ఆలేరు పట్టణం కేంద్రంలో కనకదుర్గమ్మ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదం తీర్థ ప్రసాద స్వీకరించి ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. గత మూడు రోజులుగా



అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ అమ్మవారికి గణపతి పూజ నిత్య పారాయణం, హోమం, శ్రీ మల్లికార్జున స్వామి కనకదుర్గమ్మ దేవికి కళ్యాణం నిర్వహించడం, మహిళలంతా బోనాలు సమర్పించడం, మొక్కులు చెల్లించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత భావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఆదివారం కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఘనంగా పండుగ నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రజలందరికీ దుర్గమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బిజన బాలమణి భాస్కర్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, పట్టణ అధ్యక్షులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు జట్ట నీరజ సిద్ధులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్ , మరియమ్మ మార్క్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్ఘనిస్థాన్‌లో 6.2 తీవ్రతతో భూకంపం.. భారత్ సహా పలు దేశాల్లో ప్రకంపనలు



న్యూఢిల్లీ: ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూ కుష్ ప్రాంతంలో 6.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 7:04 గంటలకు ఈశాన్య ఆఫ్ఘనిస్థాన్‌లో భూమి లోపల 215 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం కేంద్రీకృతమైంది. కలాఫ్‌గాన్‌కు సుమారు 81 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆఫ్ఘనిస్థాన్‌తోపాటు పాకిస్థాన్, భారత్, చైనా, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, తుర్క్‌మెనిస్థాన్‌లో భూ ప్రకంపకనలు నమోదయ్యాయి.కాగా, ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం కారణంగా, శనివారం సాయంత్రం ఢిల్లీ, జమ్ముకశ్మీర్‌తో పాటు ఉత్తర భారత రాష్ట్రాల్లో బలమైన భూ ప్రకంపనలు సంభవించాయి. ఈ భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్నదని, రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.2గా నమోదైనట్లు భూకంప కార్యకలాపాలను పర్యవేక్షించే 'నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ' వెల్లడించింది. అయితే ప్రాణ, ఆస్తి నష్టాల వివరాలు ఇంకా తెలియలేదు.

# హైదరాబాద్ కల్ట్ ఫిట్ జిమ్‌లో కామాంధులు.. మహిళా పైలట్ ఫిర్యాదుతో బట్టబయలు, ఇద్దరు అరెస్ట్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, తెలంగాణ బ్యూరో :**

హైదరాబాద్‌లోని సనత్‌నగర్ ప్రాంతంలో ఉన్న ప్రముఖ కల్ట్ ఫిట్ జిమ్‌లో మహిళలపై జరుగుతున్న దారుణమైన లైంగిక వేధింపుల ఉదంతం కలకలం రేపుతోంది. ఒక మహిళా పైలెట్‌తో పాటు మరో నలుగురు మహిళలపై జిమ్ ట్రైనర్లు ఈ అకృత్యాలకు పాల్పడినట్లు తేలడంతో పోలీసులు రంగంలోకి దిగారు. బాధితుల ఫిర్యాదు మేరకు కల్ట్ ఫిట్ జిమ్ ఫిట్‌నెస్ మేనేజర్ సంతోష్, అలాగే అతనికి సహకరించిన ట్రైనర్ హరీష్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.జిమ్ శిక్షణ పేరుతో సదరు మహిళా పైలెట్‌కు నమ్మకంగా దగ్గరవడానికి ప్రయత్నించిన మేనేజర్ సంతోష్, ఆ తర్వాత తన అసలు స్వరూపాన్ని బయటపెట్టాడు. తనతో ఒక రాత్రి గడపాలని ఆమెపై తీవ్రంగా ఒత్తిడి తెచ్చినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. అంతటితో ఆగకుండా, తన గర్ల్‌ఫ్రెండ్ రజినీతో కలిసి ఇద్దరు మహిళలతో ఒకేసారి




ప్రైవేట్‌గా గడపడమే తన ఫాంటసీ అంటూ ఆ పైలెట్ ముందు అత్యంత అసభ్యకరమైన, వికృతమైన ప్రతిపాదనలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. సంతోష్ చేసిన ఈ నీచమైన ప్రతిపాదనలను బాధితురాలు తీవ్రంగా తిరస్కరించడంతో, కక్షగట్టిన అతడు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపుతూ మానసికంగా, లైంగికంగా వేధించడం మొదలుపెట్టాడు. ఈ దారుణమైన వేధింపుల వ్యవహారంలో సంతోష్‌కు పూర్తిస్థాయిలో సహకరించిన ట్రైనర్ హరీష్‌ను కూడా పోలీసులు ఏ2 నిందితుడిగా చేర్చి అరెస్ట్ చేశారు. ధైర్యంగా ముందుకు వచ్చి మహిళా పైలెట్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన సనత్‌నగర్ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ విచారణలో ఇదే జిమ్‌లో శిక్షణ తీసుకుంటున్న మరికొందరు మహిళలు కూడా వీరి చేతిలో ఇలాగే వేధింపులకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. దాంతో ఈ వేధింపుల ముఠా వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసులు తమ విచారణను మరింత విస్తృతం చేశారు.

# దుర్గమ్మకు బోనం సమర్పించిన బీజన బాలమణి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ కనకదుర్గమ్మ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ, ప్రశాంతమైన వాతావరణంలో పిల్లాపాపలతో దుర్గమ్మ పండుగను జరుపుకోవాలని కోరారు. ఆలేరులో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఆలేరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని ఆమె అన్నారు.

# అధునాతన ఫీచర్లతో సరికొత్త 'ఆధార్ యాప్'.. ప్రైవసీ ఇక మరింత పటిష్టం!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, సెంట్రల్ బ్యూరో :**
భారతదేశ డిజిటల్ గుర్తింపు (డిజిటల్ ఐడెంటిటీ) వ్యవస్థలో విప్లవాత్మక మార్పు వచ్చింది. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా సరికొత్త 'ఆధార్ యాప్' ను లాంచ్ చేసింది. ఆధార్ సేవలను మరింత సురక్షితంగా, సులువుగా, గోప్యతకు ప్రాధాన్యతనిస్తూ ఈ సరికొత్త యాప్‌ను రూపొందించారు. పౌరులు తమ గుర్తింపు సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి, ఇతరులతో పంచుకోవడానికి ఈ యాప్ ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం వాడుకలో ఉన్న "ఎంఆధార్" యాప్‌ను త్వరలోనే నిలిపివేయనున్నారు, కాబట్టి వినియోగదారులు వీలైనంత త్వరగా ఈ కొత్త ప్లాట్‌ఫామ్‌కు మారాలని అధికారులు సూచిస్తున్నారు.

**ఆధార్ నిర్వహణ ఇక మరింత సులభం, సురక్షితం**

కొత్తగా తీసుకొచ్చిన ఆధార్ యాప్ ఆధునిక ఇంటర్‌ఫేస్, అధునాతన ఫీచర్లతో అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా వినియోగదారులు తమ ఆధార్ వివరాలను చూసుకోవడం, సురక్షితంగా షేర్ చేయడం మరియు ప్రైవసీ సెట్టింగ్స్‌ను మేనేజ్ చేయడం వంటివన్నీ ఒకే చోట చేసుకోవచ్చు. డిజిటల్ గుర్తింపు ధృవీకరణను వేగంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మార్చడమే లక్ష్యంగా ఈ యాప్ పనిచేస్తుంది.

**క్యూఆర్ కోడ్స్ ద్వారా సురక్షితమైన షేరింగ్**

ఈ కొత్త యాప్‌లోని అతి పెద్ద హైలైట్ ఏంటంటే.. క్యూఆర్ కోడ్స్ ద్వారా ఆధార్ వివరాలను సురక్షితంగా పంచుకునే సదుపాయం. ఇకపై ఎక్కడైనా ఐడీ ప్రూఫ్ అడిగినప్పుడు ఫిజికల్ జిరాక్స్ కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదు. అవతలి వారికి ఎంత సమాచారం అవసరమో అంతవరకు మాత్రమే ఈ క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్‌గా షేర్ చేయవచ్చు. దీనివల్ల ఆధార్ డేటా దుర్వినియోగం అయ్యే ప్రమాదం తగ్గుతుంది. హోటళ్లు, విమానాశ్రయాలు, ప్రభుత్వ/ప్రైవేట్ కార్యాలయాల్లో ఐడీ వెరిఫికేషన్ కోసం ఈ ఫీచర్ ఎంతో ఉపయోగపడుతుంది.

**మెరుగైన ప్రైవసీ నియంత్రణలు**

డిజిటల్ యుగంలో వ్యక్తిగత సమాచార గోప్యత అనేది చాలా కీలకం. కొత్త ఆధార్ యాప్ వినియోగదారులకు తమ డేటాపై పూర్తి నియంత్రణను ఇస్తుంది. తాము ఏ సమాచారాన్ని పంచుకోవాలి, దేన్ని దాచాలి అనేది యూజర్లే నిర్ణయించుకోవచ్చు. ఈ 'సెలెక్టివ్ డేటా షేరింగ్' విధానం వల్ల వ్యక్తిగత వివరాలు దుర్వినియోగం కాకుండా బలమైన రక్షణ లభిస్తుంది.

**వేగవంతమైన సేవలు, అప్‌గ్రేడ్ అవ్వడానికి కారణాలు**

ఈ యాప్‌ను వేగం, సమర్థత ప్రాతిపదికన డిజైన్ చేశారు. ఆధార్ డౌన్‌లోడ్ చేయడం, వివరాలను అప్‌డేట్ చేయడం, డిజిటల్ డాక్యుమెంట్లను యాక్సెస్ చేయడం వంటి పనుల కోసం వేర్వేరు ప్లాట్‌ఫామ్‌ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. పాత 'ఎంఆధార్' యాప్ త్వరలోనే క్లోజ్ కానున్నందున, యూజర్లు వెంటనే కొత్త యాప్‌కు మారడం మంచిది. దీనివల్ల వేగవంతమైన పర్ఫార్మెన్స్, మెరుగైన భద్రత, ఆధునిక ఇంటర్‌ఫేస్, భవిష్యత్తులో వచ్చే అన్ని అప్‌డేట్స్ నిరంతరాయంగా అందుతాయి.

**భారత డిజిటల్ భవిష్యత్తుకు సరికొత్త ద్వారం**

ఈ యాప్ వల్ల నిత్యజీవితంలో ప్రయాణాలు చేసేటప్పుడు లేదా హోటల్ చెక్-ఇన్ల సమయంలో ఫిజికల్ డాక్యుమెంట్లు వెంట తీసుకెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. డిజిటల్ ఇండియా దిశగా ప్రభుత్వం వేసిన మరో బలమైన అడుగు ఇది. సురక్షితమైన, పారదర్శకమైన, సిటిజన్ ఫ్రెండ్లీ డిజిటల్ సేవలను అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ కొత్త ఆధార్ యాప్ అద్దం పడుతోంది.

# భారత్-బ్రిటన్ వాణిజ్య ఒప్పందం ఖరారు.. జూలై 15 నుంచి భారతీయ కంపెనీలకు, ఉద్యోగులకు భారీ ఊరట!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27 :**
భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేడు లండన్ చేరుకున్నారు. జూలై 15 నుంచి ఈ ఒప్పందాన్ని అమలులోకి తెచ్చేందుకు జరుగుతున్న తుది సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొంటారు. ఈ ఒప్పందం వల్ల భారీగా సుంకాలు తగ్గడమే కాకుండా, కార్మికులకు కీలకమైన సామాజిక భద్రత లభించనుంది. రెండు దేశాల ఆర్థిక బంధంలో ఇది ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, బ్రిటన్‌తో భారతీయ కంపెనీలు చేసే వ్యాపార శైలిని పూర్తిగా మార్చేయనుంది. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, సీఫుడ్ ఎగుమతిదారులు ఈ ఒప్పందంపై భారీ ఆశలు పెట్టుకున్నారు. బ్రిటన్‌లో భారతీయ ఉత్పత్తులపై పన్నులు తగ్గడం వల్ల అక్కడి వినియోగదారులకు మన వస్తువులు తక్కువ ధరకే అందుబాటులోకి వస్తాయి. ఆర్థికపరమైన అడ్డంకులు తొలగిపోవడంతో అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ కంపెనీలు గట్టి పోటీనివ్వగలవు. తమ వ్యాపారాన్ని విదేశాలకు విస్తరించాలనుకునే చిన్న తరహా పరిశ్రమలకు ఇది ఒక గొప్ప అవకాశం.

**ఏయే రంగాలకు లాభం? తక్షణమే తగ్గనున్న సుంకాలు**

ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో లెదర్, రత్నాలు,



ఇంజనీరింగ్ వస్తువుల రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. వచ్చే నెల నుంచే ఈ రంగాల్లో ఖర్చులు తగ్గనున్నాయి. అలాగే, స్టీల్ తయారీదారులకు నిబంధనలు సులభతరం చేయడం వల్ల భారత పారిశ్రామిక రంగానికి, కార్మికులకు స్థిరమైన వృద్ధి లభిస్తుంది. తక్కువ ధరలకే వస్తువులను అందించడం ద్వారా బ్రిటన్ మార్కెట్లో భారతీయ బ్రాండ్లు తమ పట్టును పెంచుకోనున్నాయి.

**భారతీయ నిపుణులకు సామాజిక భద్రతలో ఊరట**

ఈ ఒప్పందంలో 'డబుల్ కాంట్రిబ్యూషన్ కన్వెన్షన్' ఒక కీలక అంశం. దీనివల్ల ఉద్యోగులు రెండు దేశాల్లో సామాజిక భద్రత రుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. బ్రిటన్‌కు వెళ్లే భారతీయ సిబ్బంది ఇకపై అటు ప్రావిడెంట్ ఫండ్, ఇటు నేషనల్ ఇన్సూరెన్స్ రెండూ కట్టక్కర్లేదు. ఈ నిర్ణయం వల్ల భారతీయ ఐటీ కంపెనీలకు, యువ నిపుణులకు భారీగా డబ్బు ఆదా అవుతుంది. ఇది భారతీయ టాలెంట్‌కు బ్రిటన్‌లో పని చేయడాన్ని మరింత సులభతరం చేస్తుంది. రంగం ప్రధాన ఎగుమతి ప్రయోజనం. టెక్స్‌టైల్స్ బ్రిటన్‌కు సుంకం లేని ప్రవేశం. ఐటీ సేవలు రెండుసార్లు సామాజిక భద్రత కట్టక్కర్లేదు, ఇంజనీరింగ్ స్టీల్ నిబంధనల్లో వెసులుబాటు, చిన్న తరహా పరిశ్రమలకు

**ప్రయోజనాలు.. ఇవి గుర్తుంచుకోండి!**

జూలై 15 నుంచి ప్రారంభం కానున్న ఈ మార్పుల కోసం చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తక్షణమే సిద్ధం కావాలి. ప్రత్యేక పన్ను ప్రయోజనాలు పొందాలంటే 'ఆరిజిన్ డిక్లరేషన్' కోసం రిజిస్టర్ చేసుకోవడం తప్పనిసరి. అంటే ఆ ఉత్పత్తులు భారత్‌లోనే తయారయ్యాయని ధృవీకరించాల్సి ఉంటుంది. సరైన పత్రాలు సిద్ధం చేసుకుంటే మొదటి రోజు నుంచే ఖర్చులు తగ్గించుకోవచ్చు. దీనివల్ల కస్టమ్స్ బోర్డర్ వద్ద ఎటువంటి జాప్యం లేకుండా వ్యాపారం సాగుతుంది. ఈ చారిత్రాత్మక ఒప్పందం భారత్, బ్రిటన్ మధ్య కొత్త శకానికి నాంది పలకనుంది. ఇది భవిష్యత్తులో ఆర్థిక వృద్ధికి, పరస్పర సహకారానికి బలమైన పునాది వేస్తుంది. అంతర్జాతీయ మార్కెట్లో రాణించడానికి భారతీయ ఎగుమతిదారులకు ఇది ఒక సువర్ణావకాశం. ఈ భాగస్వామ్యం వల్ల దేశంలోని పలు రాష్ట్రాల్లో లక్షలాది ఉద్యోగ అవకాశాలు రావడమే కాకుండా, ఆర్థిక సుస్థిరత చేకూరుతుంది.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, ఇబ్రహీంపట్నం :** అంతర్రాష్ట్ర స్థాయిలో గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ముఠాను శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఆదిబట్ల పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్న ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని బెర్హంపూర్ ప్రాంతం నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో అధిక ధరకు విక్రయిస్తూ అధిక లాభాలు పొందుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా గంజాయిని ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు పోలీసులకు అందిన పక్కా సమాచారంతో శంషాబాద్ టాస్క్‌ఫోర్స్ బృందం - అదిబట్ల పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. దీనిలో భాగంగా బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు గేట్ జంక్షన్ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన టాటా హారియర్, మారుతి ఎర్టిగా కార్లను ఆపి తనిఖీ చేయగా భారీ మొత్తంలో గంజాయి బయటపడింది. దింతో పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి 110 కిలోల గంజాయితో పాటు



రెండు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ సుమారు రూ.56 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులంతా మహారాష్ట్రలోని పుణె జిల్లాకు చెందిన ప్రశాంత్ గణేష్ పసల్కర్ అలియాస్ నానా (31), రాజేష్ హనుమంత్ లోంధే (31), షాహాజీ గోరక్ చంగన్ అలియాస్ పప్పు (25), ఒడిశాలోని గజపతి జిల్లాకు చెందిన శ్రీహరి లిమా (26)గా గుర్తించారు. ఈ కేసులో ప్రధాన స్మగ్లర్ మహారాష్ట్రకు చెందిన ప్రణవ్ సింగ్, గంజాయి సరఫరాదారు ఒడిశా బెర్హంపూర్‌కు చెందిన ప్రభిత్ర ప్రధాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితులు సుమారు 10--12 రోజుల క్రితం బెర్హంపూర్ చేరుకుని సరఫరాదారు ప్రభిత్ర ప్రధాన్ నుంచి గంజాయిని సేకరించినట్లు తెలిపారు. గంజాయి తరలింపులో టాటా హారియర్ కారును పైలట్ వాహనంగా వినియోగించి, మార్గమధ్యంలో పోలీసుల తనిఖీల సమాచారాన్ని ఎర్టిగా కారులోని సభ్యులకు చేరవేసేవారు. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు సాధారణ ఫోన్ కాల్స్‌కు బదులుగా ఇంటర్నెట్ కాలింగ్ వినియోగించడంతో పాటు, టోల్ ప్లాజాల వద్ద గుర్తించకుండా ఉండేందుకు ఎర్టిగా కారుకు నకిలీ మహారాష్ట్ర నంబర్ ప్లేట్ అమర్చినట్లు పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి దర్యాప్తు కోసం ఆదిబట్ల పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**డ్రగ్స్ నిర్మూలనకు యువత సహకరించాలి**

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని హైదరాబాద్ నగర పోలీసులు సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పోలీసులు కోరారు.

# వెనిజులాలో భూకంపాల విధ్వంసం..920కి చేరిన మృతుల సంఖ్య.. 50,000 మందికి పైగా గల్లంతు.!

**వెనిజులాలో జంట భూకంపాల విలయం.. 920 దాటిన మరణాలు, 50 వేల మంది అదృశ్యం!**

**కృంగిపోయిన వెనిజులా.. లా గ్వైరాలో సైన్యం రంగంలోకి.. అంతర్జాతీయ రెస్క్యూ టీమ్‌ల రాక!**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 27, సెంట్రల్ డెస్క్ :**
శుక్రవారం మధ్యాహ్నం వెనిజులా ఉత్తర తీరంలో మరో భూకంపం సంభవించింది. ఇప్పటికే రెండు విధ్వంసకర భూకంపాలతో అల్లాడుతున్న ఆ దేశానికి ఇది మరింత విషాదాన్ని చేకూర్చింది. ఆ భూకంపాల వల్ల 900 మందికి పైగా మరణించగా, వేలాది మంది గాయపడ్డారు. 4.9 తీవ్రతతో సంభవించిన ఈ కొత్త ప్రకంపన రాజధాని కారకాస్ మరియు సమీపంలోని మారకే నగరంలో కూడా అనుభవమైంది. దీంతో ప్రాణాలతో బయటపడినవారిలో, అలాగే పేరుకుపోయిన శిథిలాల మధ్య గాలిస్తున్న సహాయక సిబ్బందిలో మళ్లీ తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. వెనిజులాలో సంభవించిన అత్యంత వినాశకరమైన జంట భూకంపాల వల్ల మరణించిన వారి సంఖ్య 920 కి చేరింది. అలాగే ఈ ప్రకృతి విపత్తులో దాదాపు 2,980 మంది తీవ్రంగా గాయపడ్డారని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ శుక్రవారం ప్రకటించారు. భూకంపం వల్ల అత్యంత ఘోరంగా దెబ్బతిన్న 'లా గ్వైరా' ప్రావిన్స్‌లో శాంతిభద్రతలు, సహాయక చర్యలను పర్యవేక్షించడానికి సైన్యాన్ని రంగంలోకి దించినట్టు (మిలిటరైజేషన్) ఆమె వెల్లడించారు. కాగా, పత్రాచూకీ లేని వారి వివరాల నమోదు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక వెబ్‌సైట్‌లో శుక్రవారం మధ్యాహ్నం నాటికి ఏకంగా 50,000 మందికి పైగా అదృశ్యమైనట్లు నమోదవడం అక్కడి పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. బుధవారం సాయంత్రం ప్రభుత్వ సెలవు దినాన రాజధాని కారకాస్‌కు పశ్చిమంగా 160 కిలోమీటర్ల దూరంలో 7.2, 7.5 తీవ్రతతో వరుసగా సంభవించిన ఈ జంట భూకంపాలు, ఆధునిక లాటిన్ అమెరికా చరిత్రలోనే అత్యంత శక్తివంతమైనవిగా నిలిచాయి. శిథిలాల కింద ఇంకా వందలాది మంది చిక్కుకుని ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘోర విపత్తులో అంతిమంగా మరణాల సంఖ్య 10,000 దాటవచ్చని యూఎస్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. దేశ ఆర్థిక, రాజకీయ సంక్షోభాల నడుమ వచ్చిన ఈ విపత్తుతో వెనిజులా అతలాకుతలమైంది. కారకాస్ సమీపంలోని తీరప్రాంత నగరం లా గ్వైరాలో అనేక బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్‌మెంట్లు కుప్పకూలాయి. భారీ యంత్రాలు లేకపోవడంతో స్థానికులు తమ చేతులతోనే శిథిలాలను తొలగిస్తూ తమ వారి కోసం వెతుకుతున్నారు. ఈ క్లిష్ట సమయంలో వెనిజులాకు అంతర్జాతీయ సమాజం నుండి భారీగా మద్దతు లభిస్తోంది. విపత్తు సహాయక చర్యల



కోసం అమెరికా తాత్కాలికంగా ఆంక్షలను సడలించి, 150 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. డొమినికన్ రిపబ్లిక్, మెక్సికో, ఎల్ సాల్వడార్, స్పెయిన్, కొలంబియా, స్విట్జర్లాండ్, జర్మనీ దేశాల నుండి ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లు, స్నిఫర్ డాగ్స్, అత్యాధునిక పరికరాలతో వెనిజులా చేరుకున్నాయి. ఐక్యరాజ్యసమితి వలసల విభాగం ఈ భూకంపం వల్ల దాదాపు 70 లక్షల మంది ప్రభావితమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తూ అత్యవసర ఆశ్రయాలను, సహాయక సామగ్రిని అందిస్తోంది. అయితే, ఇంతటి భారీ వినాశనం జరిగినప్పటికీ, వెనిజులాకు కీలకమైన చమురు రంగానికి సంబంధించిన మౌలిక సదుపాయాలకు ఎటువంటి పెద్ద నష్టం వాటిల్లకపోవడం గమనార్హం.

